# హజ్ గైడు – 4. మదీనా యాత్ర

﴿ دليل الحاج – 4 : زيارة المدينة ﴾

[ తెలుగు – Telugu – تلغو ]

dalil-alhaj.com

**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్

islamhouse.com

2010 - 1431

# ﴿ دليل الحاج – 4 : زيارة المدينة ﴾

« باللغة التلغو »

dalil-alhaj.com

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

islamhouse.com

2010 - 1431

# హజ్ గైడు – 4. మదీనా యాత్ర

## ఈ యాత్ర యొక్క ప్రత్యేకత:



ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మస్జిదె నబవీ సందర్శనంలో అనేక శుభాలున్నాయనే విషయాన్ని పండితులు అంగీకరించినారు. ఇక్కడ చేసే నమాజు, మక్కాలోని మస్జిదే హరమ్ లో చేసే నమాజును వదిలి, మిగిలిన ఇతర మస్జిదులలో చేసే నమాజు కంటే వెయ్యి రెట్లు ఉన్నతమైనదిగా చెప్పబడింది. దీని గురించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించినారు "మూడు మస్జిదుల కొరకు ప్రయాణించవచ్చును – అవి మస్జిద్ అల్ హరమ్ (మక్కా), నా మస్జిదు (మస్జిదె నబవీ, మదీనా) మరియు మస్జిదె అఖ్సా (బైతుల్ మఖ్దిస్)"

### మదీనా యాత్ర యొక్క శుభాలు:

- మదీనా వైపు ప్రయాణిస్తున్నపుడు, యాత్రికుడు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై వీలయినంత అధికంగా దరూద్ చదువుతూ అంటే దీవెనలు మరియు సలాములు పంపుతూ ప్రయాణం కొనసాగించవలెను. ఇంకా ఈ ప్రయాణాన్ని ప్రయోజనకరమైనదిగా చేయమని మరియు అతని మంచి పనులు స్వీకరించమని అల్లాహ్ ను ఇలా వేడుకుంటూ ప్రయాణించవలెను: (ఓ అల్లాహ్! నీ కరుణాకటాక్షాల ద్వారాలు నా కొరకు తెరుచుము. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మస్జిదె నబవీ సందర్శనానికి అనుమతినివ్వుము మరియు నీవు దేనినైతే నీ దాసులు మరియు విధేయులైన ఆరాధకులకు ప్రసాదించినావో, దానినే నాకూ ప్రసాదించుము. నన్ను క్షమించుము మరియు నాపై దయ చూపుము. నీవే అందరి కంటే అత్యున్నతంగా ప్రసాదించేవాడివి).
- మదీనాలో ప్రవేశించే ముందు, మీకు వీలుంటే స్నానం చేసి, పరిశుభ్రమైన దుస్తులు ధరించవలెను మరియు మదీనా యొక్క ఔన్నత్యాన్ని గౌరవిస్తూ, ముందుకు సాగవలెను.
- మస్జిదె నబవీ వద్దకు వచ్చిన తరువాత, ముందుగా కుడి కాలు లోపలికి పెట్టి మస్జిదులోనికి ప్రవేశించవలెను. అలాగే మస్జిదు నుండి బయటికి వచ్చేటప్పుడు, ఎడమ కాలు బయటకు పెట్టి మస్జిదు నుండి బయటకు రావలెను.
- ఎక్కువ రద్దీగా లేని పక్షంలో మస్జిదులోని అర్రౌద అనే ప్రాంతం (ఇమాం యొక్క మెంబరు మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్న గది మధ్యన, వేరే రంగు కార్పెటుతో కప్పబడి ఉన్న ప్రాంతం) వద్దకు వెళ్ళవలెను. అక్కడ రెండు రకాతుల నమాజు చేసి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉంచబడిన గది వైపునకు వెళ్ళవలెను. ఆయనను గౌరవిస్తూ, ఆ గదికి అభిముఖంగా నిలబడి ఆయనపై సలాములు పంపవలెను. ఇలా సలాములు పంపునపుడు చాలా తక్కువ శబ్దంతో, ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా, ఆ ఉన్నత స్థానాన్ని గౌరవిస్తూ జాగ్రత్తగా మెలగవలెను.

- ఇక్కడ హిస్నుల్ ముస్లిం అనే దుఆల పుస్తకంలోని దుఆలను గాను, ఇతర మంచి ప్రామాణిక పుస్తకాలలోని దుఆలు గాని, మీకు జ్ఞాపకం ఉన్న దుఆలు గాని చదవ వచ్చును.
- కొంచెం ముందుకు జరిగి, అబు బకర్ సిద్దీఖ్ రదియల్లాహు అన్హుల పై సలాములు పంపవలెను.
- అలాగే ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హుపై కూడా సలాములు పంపవలెను.
- ఆ తరువాత ఖిబ్లా వైపునకు తిరిగి, వారి యొక్క స్వర్గ స్థానాలను ఇంకా ఉన్నతపరచమని అల్లాహ్ ను వేడుకుని, మీ కొరకు మరియు ఇతరుల కొరకు దుఆ అల్లాహ్ ను ప్రార్థించవలెను.
- ఆ తరువాత అర్రౌద ప్రాంతానికి తిరిగి వచ్చి, వీలయినంత ఎక్కువగా దుఆలు చేయవలెను.

**అల్ బఖీ మరియు ఉహుద్ షహీదుల సందర్శనం:**

- మస్జిదె నబవీకు ప్రక్కనే ఉన్న జన్నతుల్ బఖీ స్మశాన స్థలాన్ని సందర్శించి, అక్కడ ఖననం చేయబడిన ప్రవక్త ముహమ్మద్ సల్లలాహు అలైహి వసల్లం యొక్క కుటుంబ సభ్యులపై మరియు వివిధ సహచరులపై సలాములు పంపవలెను, వారి మన్నింపునకై అల్లాహ్ ను వేడుకోవలెను.
- ఆ తరువాత యాత్రికుడు మస్జిదె ఖుబాను సందర్శించి, అక్కడ రెండు రకాతుల నమాజు చేయవలెను. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి శనివారం మస్జిదె ఖుబాకు వెళ్ళి, రెండు రకాతుల నమాజు చేసేవారు.
- అలాగే ఉహద్ కొండ వద్దకు వెళ్ళి, అక్కడి షహీదులపై ముఖ్యంగా స్వర్గంలో షహీదుల నాయకుడైన హంజా రదియల్లాహు అన్హుపై సలాములు పంపి, వారిని మన్నించమనీ, వారికి స్వర్గంలో ఇంకా ఉన్నత స్థానాలు ప్రసాదించమని అల్లాహ్ ను వేడుకోవలెను.

**మదీనాలో చేసే నమాజులు:**

- మస్జిదె నబవీలోనే అన్ని నమాజులు చేయటం మంచిది. అబు హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించినారు: (నా యొక్క ఈ మస్జిదులో చేసే నమాజు, మస్జిద్ అల్ హరమ్ లో తప్ప ఇతర మస్జిదులలో చేసే నమాజు కంటే వెయ్యి రెట్లు ఉత్తమమైనది).

**మదీనా నుండి తిరుగు ప్రయాణం:**

- మదీనా వదిలే ముందు యాత్రికుడు మస్జిదె నబవీలో రెండు రకాతులు నమాజు చేసి, దుఆ చేసుకోవటం మంచిది. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి, ఆయనపై సలాములు పంపి, ఇలా సెలవు తీసుకోవలెను: "ఓ అల్లాహ్! ఈ యాత్రను నా చివరి యాత్రగా చేయకుము. ఈ రెండు పవిత్ర నగరాలను మరలా సందర్శించటాన్ని నీ అనుగ్రహాల ద్వారా నా కొరకు సులభతరం చేయుము. దయచేసి నన్ను క్షమించుము, నాకు ఆరోగ్యాన్ని మరియు ఇహపరలోకాల సాఫల్యాన్ని ప్రసాదించుము. నా ఈ యాత్రను స్వీకరించుము. నన్ను క్షేమంగా నా స్వంత ఊరికి చేర్చుము."